
AKBAR

**నిన్న రాత్రి వో కల వచ్చింది**

పేరు తెలియని దేశం. నేనెప్పుడూ చూడని దేశం
చుట్టూ కొండలు. ఆ కొండలు నల్లనివో ఎర్రనివో పచ్చనివో కాదు నీలపు కొండలు. నీలి మేఘాలు గుంపులు గుంపులుగా వుప్పుల్లగుప్పులు తిరుగుతున్నట్లు కొండలు.
ఆ కొండల మీంచి నేనలా దిగి వస్తుంటే సీతాకోకచిలుకల గుంపు ఎదురయింది. భుజాల మీద, కుడిబుగ్గ మీద ఎద మీద వాలిన సీతాకోకచిలుకలు. వూదారంగుపూలు. పుప్పొడి వెద జల్లాయి ఇంకాస్త వచ్చానో లేదో ఎదురుగా ఆకాశమేమో అనిపించేంత విశాల సముద్రం. అంతెత్తు కొండ మీంచి సముద్రాన్నిచూస్తే కళ్లు తిరగలేదు. సముద్రం వైపు పరుగులాంటి నడకతో పరిగెత్తాను. కొండ మీద ఆఖరి అడుగు.

★★★

**మృదువైన ఇసుక**

పిల్లల కేరింతలు. చిన్నిచిన్ని సైకిళ్ల మీద తిరిగే పిల్లలు
చెట్టాపట్టాలేసుకుని పరుగులు తీస్తున్న యువతీయువకులు
ఈత కొట్టేవారు. ఆ వేకువలో ఇసుకలో పడుకుని సూర్యోదయం కోసం చూస్తున్న వారు ఆనందం తప్ప విషాదం తెలియని రసరమ్య దేశం.
'దేశమా! నీ పేరేమి?
నా నడుము చుట్టూ చేతులు వేసి దగ్గరగాహత్తుకుంటూ నాకళ్లలోకి మోహపు చూపులు గుచ్చుతూ 'ప్రేమ' అని చెప్పాడు.
బోల్డెంత ప్రేమేసింది.
నా పెదవులతో అతని పెదవులను ముద్దుపెట్టుకున్నాను
- అందుకే నాకు రాత్రులంటే ఇష్టం.
రాత్రి పూట నిద్ర ఇష్టం.
ఆ నిద్రలో వచ్చే కలలంటే ఇష్టం.

★★★

**నిన్న రాత్రి ఓ కల వచ్చింది**

పేరు తెలిసిన దేశం. నేనుంటున్న దేశమే.
నడివీధిలో బహిరంగ తులాభారం.
ఓ వైపు కులమత వర్గ లింగ వయోభేదం లేకుండామనుష్యులు. మరో వైపు డబ్బుల కాగితాలు. చూస్తుండగానే వాళ్లంతా యంత్రాలుగా రహదారులుగా, ఆనకట్టలుగా, భవనాలుగా, మందులుగా ప్లాస్టిక్ ముక్క లుగా మారిపోతున్నారు. డబ్బుల కాగితాలు పంచుకుంటున్న వాళ్లలో వో తెలిసిన ఆకారం నా దగ్గరికి వస్తోంది. చాలా దగ్గరికి. నా చేయి అందుకుని వడివడిగా నడుస్తోంది. నేను నడవడం లేదు. కాని ఆ ఆకారం వెంటే నా శరీరం.
పెద్ద భవనం.
లోపలకి రాగానే నా చేతిని వదిలేసింది. ఆ విశాలమైన ఇంట్లో ఎటో మాయమయిపోయిందా ఆకారం. వెతుకుతున్నా...వెతుకుతున్నా ఎవరు కనిపించడం లేదు. ఆ భవనంలో మరో మనిషి కాదు కదా చీమ దోమ కూడా కనిపించడం లేదు. వెతుకుతూనే వున్నాను. ఓ వైపు అరుపులు నవ్వులు చప్పుళ్ళు. అటు పరిగెత్తాను. తలుపులు వేసున్నాయి. లోపలి నుంచి గొడవ-గొడవ. ఆ నిశ్శబ్దంలో ఆ గొడవ నా కెంతో శక్తినిచ్చింది. తెలిసిన ఆకారం. వెనక మరిన్ని ఆకారాలు. ఏమిటో వాళ్ళంతా వొక్కలానే వున్నారు.
'నీ బెడ్ రూం ఇది. ఇది నాది' అంది ఆ ఆకారం.
తలుపులు మూసేసుకున్నాను.
కొత్త వొంటరి తనం. భయం.
మూసుకున్న తలపుల దగ్గరే కూలబడి ఏడుస్తున్నాను.
నా ఏడుపుకి నా మెడనరాలు కంటిపాప నరాలు చిట్లి ధారాపాతంగా రక్తం కారిపోతోంది. కానీ నా ఏడుపు నాకు వినిపించడం లేదు. కళ్ళు

★★★

'దేశమా'! నీ పేరేమి?
నా నడుము చుట్టూ చేతులు వేసి దగ్గరగా హత్తుకుంటూ మోహపు చూపులు గుచ్చుతూ 'ప్రేమ' అని చెప్పాడు.
బోల్డంత ప్రేమేసింది.
నా పెదవులతో అతని పెదవులు ముద్దు పెట్టుకున్నాను.


★★★

కనిపించడం లేదు. వొంటరి తనమా? కాదు. కాదేమో. అవునేమో. సమూహంలోనూ లేనా? నేనెలా వున్నాను? ఎలా వున్నాను?

అందుకే నాకు రాత్రులంటే భయం.
రాత్రి నిద్రపోవడమంటే భయం
నిద్రలో వచ్చే కలలంటే భయం.

ఆయన మిమ్మల్ని వేధిస్తున్నారా? అంటే తాగి వచ్చి గొడవ చేస్తున్నారా?'
నల్లకోటు ఆకారం అడిగాడు
లేదు - చెప్పాను.
'డబ్బు తీసుకురమ్మంటున్నారా?'
లేదు.
'మాటలతో నొప్పిస్తున్నారా'
నాతో మాట్లాడనే మాట్లాడడు.


ఒకప్పుడు సీతాకోకచిలుకలు,పద్మాలు,కలలోకి వచ్చేవి. ఇప్పుడు గాజు పెంకులు వస్తున్నాయి.
ఏదో పాపం సీతాకోకచిలుకల్ని, వాన చినుకుల్ని పారిజాతాల్ని చూసి గలగల నవ్వుతుంది.



'మీరు అడిగింది కాదంటున్నారా?'
నేనేం అడగలేదు.
'మరెందుకని అతని నుంచి విడిపోవాలనుకుంటున్నారు?'
వుండాలని లేదు
'ఎందుకని ?'
భయంకరమైన కలలు వస్తున్నాయి
'కలలకి విడిపోవడానికి ఏమిటి సంబంధం. మీరు తొందరపడుతున్నారు. అతనికి మంచి భవిష్యత్తు వుంది.'
అంటే?
'అతను తను కావాలనుకున్నది సాధించగలడు. చాలా తెల్లివైన వాడు.
అయితే ఏంటిట?
'అతని అభివృద్ధిని చూసి భార్యగా మీరెంతో సంతోష పడొచ్చు. గర్వపడొచ్చు'- అంది నల్లకోటు
అతని అభివృద్ధి చూసి సంతోషపడాలా? ఒకప్పుడు నీతాకోకచిలుకలు, పద్మాలు, కలలోకి వచ్చేవి. ఇప్పుడు రక్తం గాజు పెంకులు వస్తున్నాయి.
'మీరు తిరిగి అవే మాటలు మాట్లాడుతున్నారు. కలలు అంటారేంటి? అతని పరిచయం కోసం స్నేహం కోసం చాలామంది పాకులాడుతుంటారు. అటువంటిది మీరు అతనికి భార్య. మీకంటే అతనిని దగ్గరగా మరెవ్వరూ ఎరగరు. అలాంటి వృద్ధిలోకి వస్తున్న ప్రముఖునికి దగ్గర వ్యక్తిగా వుండటం మీ అదృష్టం. మీ అదృష్టానికి ఎందరో అసూయపడుతుంటారు.'- అంది నల్లకోటు
పెళ్లికి ముందు నాకు అలాంటి కలలు రాలేదు. ఇప్పుడే వస్తున్నాయి. వాళ్ళంతా అతని లాగే వున్నారుగా. వుండనీయండి. నేనొక్కదాన్ని వెళ్ళిపోతే ఏమవుతుంది. అతనికి దగ్గరగా వుండేంత అదృష్టాన్ని నాగుండె మోయలేదు. నాది చాలా చిన్నగుండె. పాపామా గుండె పిచ్చిది. గుండె ఇంత అదృష్టాన్ని భరించలేదు. పగిలి ఛస్తుంది. ఏదో పాపం నీతాకోక చిలుకల్ని, వానచినుకుల్ని పారిజాతాల్ని చూసి గలగలా నవ్వుతుంది. పిచ్చిది. పాపం. వదిలై రాదా..
ఆ గుండెను అలా...
'అతను మంచివాడు. ఎవరు సహాయం అడిగినా కాదనకుండా చేస్తాడు.'
అవునట.
'మరి అంత మంచి వ్యక్తి నుంచి మీరెందుకు విడిపోవాలనుకుంటున్నారు.' అడిగింది నల్లకోటు.
నేను ఏ పురాణ కాలంలోనే పుట్టి వుంటే ఆ మంచి తనాన్ని గానం చేస్తూ మరింత పాతివ్రత్యాన్ని పాటించి సకల దేవతలు, మునులు, దేవుళ్ల నుంచి వరాలు పొందివుండేదాన్నేమో. లేదా ఆ మంచితనం భరించలేక అతన్ని శపించి అయినా నా దారి నేను చూసుకుని వుండేదాన్ని. ఇంత బతుకు బతికి ఇన్నేళ్ళ పురాణాలు చరిత్ర తరువాత మా జీవితాలు ఇలా నల్లకోటులో ఇరుక్కుపోయాయి. మాకు సంతోషాన్నిచ్చేది మీకు న్యాయంగా తోచదు.
'మీరు అతనితోనే వుండాలి'
మీరంతా కావలిస్తే అతనినే సపోర్ట్ చేయండి. అతనితో కలిసి

## ఆస్కార్ కధాకమామీషు

ప్రతియేటా ఆస్కార్ అవార్డుల సందడి మీడియాలో చూస్తుంటాం. ప్రతి సినీ కళాకారుడికీ స్వప్నంలాంటిదైన ఈ అవార్డుల ఎంపిక వెనుక కూడా ఓ పెద్ద తతంగం జరుగుతుంది. అమెరికాలోని అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ కు చెందిన 5,371 మంది ప్రముఖ వ్యక్తులు అవార్డుల ఎంపిక క్రమంలో ఎలక్టరేట్ గా ఉంటారు. అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం రోజు వీరి నిర్ణయం ఎందరో కళాకారుల స్వప్నాలను నిజం చేస్తుంది. కలలను కల్లలు చేస్తుంది. ఈ పానెల్ లో 13 విభాగాలు ఉంటాయి. పెద్ద పానెల్ లో



నటులు, వివిధ ఇతర విభాగాలలో డైరెక్టర్లు, సినిమాటోగ్రాఫర్లు వంటి టెక్నీషియన్లు వుంటారు. ఒకక సంవత్సరం ఆస్కార్ అవార్డు నామినేషన్ కు ఎంపికైన వారు నియమానుసారం తదుపరి సంవత్సరం పానెల్ సభ్యులవుతారు. మిగతా సభ్యులను వీరే నామినేట్ చేస్తారు. ఇటువంటి వారంతా సినిమా వ్యాపారంలో ఎనిమిది నుండి తొమ్మిది సంవత్సరాల వరకు పనిచేసిన వారై వుంటారు. ఆ సంవత్సరపు సినిమాలకు సంబంధించిన వివరాలను ఎగ్జిక్యూటివ్ కమిటీ రెండు నెలలకు ఒకసారి సమావేశమై చర్చిస్తుంది. చివరి అనుమతి మాత్రం ప్రతి విభాగపు సభ్యులు, బోర్డు ఆఫ్ గవర్నర్లతోకూడిన 39 మంది సభ్యుల సంఘమే ఇస్తుంది. అయితే ఇక్కడ కూడా రాజకీయాలు జరుగుతాయనేది నిర్వివాదాంశం.



★★★

రాత్రి రెండయింది

కర్టెన్ పక్కకు లాగి పక్క గది వైపు చూశాను.

తలుపులు వేసున్నాయి.

వెక్కెక్కి ఏడ్చాను. అలా ఏడుస్తూనే వున్నాను.

రాత్రులన్నీ అలా జరిగిపోతున్నాయి.

★★★

వుండండి. కాని నన్నుమాత్రం తనతో కలిసి వుండమనకండి. అంత అభివృద్ధిని చూసి స్వీకరించే శక్తి పుప్పొడిని, వానతుంపర్లని చూసి సవ్వడి చేసే నా వెర్రి చిన్ని మనసుకి లేదు. నన్ను వదిలేయండి.

'కుదర్దు. మీరు అతనితోనే వుండాలి' ఆజ్ఞాపించింది నల్లకోటు.

నేనుండలేను. నాలో మనిషి ఇంకా జీవించే వున్నాడు. మానవీయ లక్షణాలు నాలో ఇంకా వున్నాయి. అవి నాలో వున్నంత కాలం నేనతనితో కలిసి దగ్గరగా వుండలేను. ఇప్పటికి నన్ను వదిలేయండి.

'మానవీయ లక్షణాలు వున్నాయిగా. వుండు.! సహనం చూపించు!!' అంది నల్లకోటు.

నాలోని మానవీయతకు సహనం దయా లేనట్టున్నాయి. అతన్ని బాగా తన్నాలని కాని ఇలా ప్రవర్తించనేంతగా కాని అతన్ని బాగు చేయాలని అనిపించడం లేదు. అతన్ని భరించే వాళ్లకి అతన్ని వదిలేసి నా దారి నేను చూసుకోవాలనుకుంటున్నాను.

కుదర్దు. కుదర్దు. వెళ్ళు. అతనితోనే వెళ్ళు. అతనితోనే వుండు. అతనిని అతని సహచరులని భరించు. వెళ్ళు... వెళ్ళు అంటుంది నల్లకోటు.

తెలివి రావడం లేదు. లేవాలి... లేవాలి దిగ్గున లేచి కూర్చున్నాను. చేతిని చాపి లైట్ వేశాను. టైమ్ చూశాను.

రాత్రి రెండయింది.

కర్టెన్ పక్కకి లాగి పక్కగది వైపు చూశాను. తలుపులు వేసున్నాయి.

వెక్కెక్కి ఏడ్చాను. అలా ఏడుస్తూనే వున్నాను.

రాత్రులన్నీ ఇలానే జరిగిపోతున్నాయి.

తేల్చుకోవాలి. ఏదో ఒకటి తేల్చుకోవాలి. లేకపోతే ఓ వంక కలలు కన్నీళ్ళు మరో వంక మూసినతలుపుల అభివృద్ధి సాగిపోతూనే వుంటుంది.

తేల్చుకో...

ఫోన్ దగ్గరికి వెళ్ళినెంబర్ డయల్ చేశాను

నిద్ర మత్తులోంచి అటువైపు మగగొంతు.

'తను వుందా?'

'ఆ'

అతను ఆమెను నిద్ర లేపుతున్నాడు.

'హలో'! అందామె.

'డైవోర్స్ తీసుకోవాలి! నువ్వే నా లాయర్వి' స్థిరంగా స్పష్టంగా చెప్పాను.

రిసీవర్ క్రెడిల్ చేసి వేసిన కర్టెన్ లోంచి బయటకు చూశాను.

చీకటి!

ఇప్పుడా చీకటి నన్ను భయపెట్టడం లేదు.

నిద్ర పడితే బాగుండు...

కలలొస్తాయి కదా!..

సంతోషానిచ్చేవి. బెంగనిచ్చేవి.

అంతే కాని అతని కలలు కాదు కదా?

★★★

***నిన్న రాత్రి ఓ కల వచ్చింది.***

తేయాకు తోటల్లో రంగు రంగు పావడాలు కట్టుకున్న స్త్రీల గుంపులో కలిసి ఆడుతూ పాడుతూ నే తేయాకుని బుట్టల్లో నింపుతున్నానట...


NDA NAVY AIRFORCE NDA NAVY AIRFORCE NDA

NDA NAVY AIRFORCE NDA NAVY AIRFORCE

**ఇంటర్మీడియట్‌లో చేరండి**

**ఇంటర్ పూర్తయ్యేలోగానే సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగ అవకాశం**

ఇంటర్ (MPC)తోపాటు ఏక కాలంలో UPSC నిర్వహించే NDA మరియు NAVY, AIRFORCE టెక్నికల్/నాన్ టెక్నికల్ Job oriented courseలకు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ.

ఇంటర్ పాసైన విద్యార్థులకు NDA, AIR FORCE, NAVY లకు ఇంటెన్సివ్ శిక్షణ ఇస్తున్న ఏకైక విద్యాసంస్థ.

**సీటు రిజర్వేషనుకు రూ. 2000/- చెల్లించి డైరెక్టుగా మెడికల్ టెస్టుకి హాజరవ్వండి**

**మెడికల్ టెస్ట్ 17-5-1998 & 24-5-1998**

# సునీత అకాడమీ

**రెసిడెన్షియల్ కాలేజ**

కొప్పరావూరు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522 508.

ఫోన్స్: (0863) 293212, 293150

NDA NAVY AIRFORCE NDA NAVY AIRFORCE

NDA NAVY AIRFORCE NDA NAVY AIRFORCE NDA